
తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 159 బుధవారం 10 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5

## సిఎం రేవంత్‌తో
# క్రికెటర్ సిరాజ్ భేటీ
### టీమిండియా జెర్సీ బహూకరణ



హైదరాబాద్,జూలై9తెలంగాణ ముచ్చట్లు : : టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత భారత క్రికెటర్లకు వారి వారి సొంత నగరాల్లో ఘనం గా స్వాగతం లభిస్తుంది. తాజాగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ హైదరాబాద్ చేరుకున్న తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ని కలిశారు. టీ20 వరల్డ్ కప్ గెలిచినందుకు సిరాజ్ ను సీఎం రేవంత్ రెడ్డి శాలువా కప్పి

2 లో



# సొంత జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

- వివిధ అభివృద్ధి పనుకుల పలు శంకుస్థాపనలు
- కలెక్టరేట్‌లో మొక్కనాటిన

మహబూబ్‌నగర్,జూలై9తెలంగాణ ముచ్చట్లు : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో

2 లో

## ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో
# ప్రోటోకాల్ రగడ
### కలెక్టర్ తీరుపై మంత్రి పొన్నం నిరసన



హైదరాబాద్,జూలై9తెలంగాణ ముచ్చట్లు : నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కల్యాణంను చూడటానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది కానీ.. ప్రోటోకాల్ రగడ నెలకొంది. పట్టు వస్త్రాలు సమర్పించడానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో

2 లో

# రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

- దానిని ఆచరించి గౌరవించాల్సిన బాధ్యత మీదే - ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..రాజ్యాంగానికి అపహాస్యం - తెలంగాణలో ఫిరాయింపులపై సుప్రీం తలుపు తడతాం - రాహుల్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



న్యూఢిల్లీ,జూలై9తెలంగాణ ముచ్చట్లు : రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రావడం లేదా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ప్రశ్నించారు. మాజీమంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు కెఆర్ ఉరేవ్ రెడ్డిలతో కలసి ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దాన్ని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని మండిపడ్డారు. ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఆ పార్టీయేనన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు వేస్తామని, స్పీకర్‌ను కలసి ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే ఫిరాయింపుల అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం అన్నారు. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ

2 లో

## చట్నీలో ఎలుక ఘటనపై
# మంత్రి ఆగ్రహం
### తక్షణం దర్యాప్తు చేసి నివేది ఇవ్వాలన్న దామోదర




సంగారెడ్డి,జూలై9 తెలంగాణ ముచ్చట్లు : చట్నీలో ఎలుక పడిన ఘటనపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సంగారెడ్డి అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులను మంత్రి దామోదార రాజనర్సింహ ఆదేశించారు.

2 లో

## అంగరంగవైభవంగా
# ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు




హైదరాబాద్,జూలై9 తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్ బల్కంపేట్ ఎల్లమ్మ కల్యాణం వైభవంగా జరిగింది. .అమ్మవారి కల్యాణానికి ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. ఎల్లమ్మ కల్యాణానికి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరపున మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా హాజరయ్యారు. ఎల్లమ్మ తల్లి దేవస్థానం అమ్మవారి గర్భాలయాన్ని ఆలయ అధికారులు ప్రత్యేకంగా అలకంరించారు. అమ్మవారి మూలవిరాట్ కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి 27 చీరలు,స్వామి వారికి 11 పంచెలతో . రంగు రంగుల పూలతో అమ్మవారి

2 లో







## కలుషితాహారంతో
# విద్యార్థులకు అస్వస్థత

మెదక్,తెలంగాణ ముచ్చట్లు : జూలై9 : మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఉదయం అల్పాహారం దొడ్డ ఉప్మా తిన్న విద్యార్థులు ఒక్కొక్కరుగా వాంతులు చేసుకున్నారు. దీంతో వెంటనే 20 మంది విద్యార్థులను రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సిబ్బంది. ముగ్గురికి తీవ్రస్వస్థతకు గురికాగా.. మరో 17 మందికి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వీరిని పరీక్షించిన

2 లో

# సంపాదకీయం

## ఎంతకాలమీ ప్రజా వంచన !

వికసిత భారత్ పేరుతో ఇక ఎంతోకాలం అద్భుత ప్రసంగాలనే చేయలేం. రష్యా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ అక్కడా.. భారత్ వెలిగిపోతోందని మాట్లాడారు. బ్రహ్మాండగా అభివృద్ధి చెందిందని, ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. ఆర్థికంగా ఎదిగిందని అన్నారు. అనేక రంగాల్లో ముఖ్యంగా రైల్వే, విద్యుత్ రంగాల్లో అద్భుత ప్రగతిని సాధించామని అన్నారు. నిజంగానే అభివృద్ధి చెందితే ప్రజల బతుకులు ఎందుకు దౌర్భాగ్యంగా ఉన్నాయో తెలుసుకోలేకపోతున్నారు. రూపాయి ఎందుకు బలహీనపడుతుందో చెప్పడం లేదు. నిరుద్యోగుల ఆక్రందనలు ఎందుకు పట్టించుకోవడం లేదు. ధరలు అందకుండా పోతున్నా ఎందుకు చర్యలు కోవడం లేదు. ఇవన్నీ దాచి భారత్ పరుగులు పెడుతుందని, అభివృద్ధితో దూసుకుపోతుందని ఎలా చెప్పగలుగుతున్నారు. సొంత డబ్బా కొట్టుకోవడంతోనే అమృత కాలం సాగుతోంది. ప్రజలు సజావుగా.. సక్రమంగా బతకడానికి అవసరమైన పరిస్థితులు ఉంటేనే ప్రజలు అమృతకాలం గొప్పదని భావిస్తారు. కాలం మంచిగా ఉండాలంటే పాలకుల్లో చిత్తశుద్ధి ఉండాలి. ప్రజలకు మేలు చేయాలన్న తపనా ఉండాలి. ప్రజలకు బతుకుపై భరోసా కల్పించేలా పాలకుల విధానాలు కూడా ముఖ్యం. ఇవన్నీ ఉంటే ప్రజలు మరింత కష్టపడ గలరు. దేశ అర్థిక పురోభివృద్ధిలో తమ చెమటను రంగరించగలరు. ముందుగా ఈ దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలి. కులాలకతీతంగా అభివృద్ధి సాగాలి. కులాల ఆధారంగా పేదరికాన్ని నిర్ధారించ లేమని గుర్తించాలి. కులగణన అంటున్న వారు...భారత్‌ను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను పటిష్ఠం చేస్తున్నారని భావించాలి. ఈ విషయంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి. కులమతాలు అవసరం లేదంటున్న రాజకీయ నాయకులు ఈ విషయంలో ద్వంద్వ నీతిని పక్కన పెట్టాలి. ఒకేదేశంలో ఒకే చట్టం ఉండాలి. అది ఎవరికైనా ఒకే విధంగా ఉండాలని కోరుకోవాలి. ఆధునిక ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ ఉమ్మడి పౌరస్మృతి ఉండడం వాంఛనీయమే. సమాజంలో ఏ వర్గమైనా ఇవాళ వెనకబడి ఉండడానికి, కొద్ది మంది చేతుల్లో సంపద కేంద్రీకృతం కావడమే కారణంగా చూడాలి. ఈ అసమనాతలను తొలగించేలా పాలనా పరమైన చర్యలు తీసుకోవాలి. 50 శాతం సంపద కేవలం మూడు శాతం జనాభా చేతుల్లో ఉండడం వల్ల పేదలు మరింత పేదులగా మారారు. అత్యధిక జనాభా రెండుపూటల భోజనం చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నదని గుర్తించడం లేదు. అన్నధాన్యాలు పండుతున్నా పస్తులు ఉండాల్సిన ఖర్మ పడుతోంది. పేదరికం, అత్యాచారాలు, అవమానాలు, అణిచివేత ఈ దేశంలో సర్వసాధారణ విషయాలుగా మారయి. ఈ దేశంలో నిరుపేదలైన ఆదివాసులు చిన్నచిన్న నేరాలపై ఏళ్లతరబడి బెయిలు లేకుండా జైళ్లలో మగ్గు తున్నారు. ప్రధాని మోదీ పదేపదే మరో పాతిక సంవత్సరాల అమృత కాలంలో తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు వికసిత భారత్ అంటూ కొత్త నినాదాం ఎత్తుకున్నారు. దేశం ఎలా ఉండాలో చెబుతున్నారు. తీసుకుంటున్న చర్యలు ఎలా సాకారం కాబోతున్నాయో చెబుతున్నారు. కానీ దానికన్నా ముఖ్యం ప్రజలు ఈ దేశంలో స్వేచ్ఛగా బతకగలిగేలా పరిస్థితులు రావాలి. బతుకుతామన్న ధీమా కూడా ముఖ్యమే. ఉద్యోగం లేదా ఉపాధి ఎంచుకుని బతుకుతామన్న భరోసాకు తగ్గట్లుగా పరిస్థితులు కల్పించాలి. ధరలను అదుపు చేయగలగాలి. ప్రధానమంత్రిగా మోడీ ఈ దేశంలో సామాజిక, ఆర్థిక, లైంగిక, చట్టపరమైన అసమానతలపై మాట్లాడడంలో తప్పు లేదు. కానీ సామాన్యులు వీటిని పాటిస్తూనే.. బతకు దెరువు ఎలా అన్న బెంగలో ఉండరాదు. ఇకపోతే ఇవన్నీ చిత్తశుద్ధిగా అమలు చేస్తూ..ప్రజల్లో విశ్వాసం కలిగిస్తే..పాలకులను వారే అక్కున చేర్చుకుంటారు. ప్రజల మద్దతు పొందేందుకు అప్పుడు ఎత్తులు జిత్తులు వేయాల్సిన అవసరం లేదు. తగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తే తద్వారా ప్రజలను ఆకర్షించి విస్తరించగలిగిన శక్తి దానతంతట అదే సమకూరుతుంది. అప్పుడు అధికారం కోసం ఎలాంటి అనారోగ్య కరమైన చర్యలకు పాల్పడాల్సిన అవసరం ఉండదు. దేశంలో అవినీతికి, కుంభకోణాలకు పాల్పడుతున్న శక్తుల్నీ ఏకమవుతు న్నాయని విరుచుకుపడిన మోదీ, వారి భరతం పట్టడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారన్నదే అనుమానం. కాళేశ్వరంలో అవినీతి జరిగితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. జగన్, కెసిఆర్‌ల అవినీతి గురించి పదేపదే మాట్లాడుతున్న బిజెపి నేతలు ఒక్క చిన్న చర్య కూడా తీసుకోలేక పోయారు.ప్రజల్లో విశ్వాసం కల్పించే బదులు రాజకీయ అవకాశ వాదం అవలంబిస్తూ వస్తున్నారు.పార్టీలను చీల్చడం,తమకుఅనుకూలంగ ఆప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం మోడీ దృష్టిలో అభివృద్ధి అవుతుందేమో.కేవలం ప్రతిపక్షాలపై మాత్రమే అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజలు ఎలా విశ్వసిస్తారన్నది కూడా గమనించాలి.అవినీతిపరులపై చర్యలు తీసుకుంటామన్న మోదీ ఉపన్యాసాలకు విలువ లేదని కూడా తేలిపోయింది.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

### - భట్టి, కోమటి రెడ్డి, తుమ్మలతో కలిసి ఐడిఓసిలో రైతు భరోసా జిల్లాస్థాయి వర్క్ షాప్ నకు హాజరు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో బుధవారం పర్యటించను న్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉదయం 10:30 గంటలకు రఘునాథపాలెం మండలం వీ.వెంకటాయపాలెంలోని ఐడిఓసిలో జరిగే రైతు భరోసా జిల్లా స్థాయి వర్క్ షాప్ నకు హాజరవుతారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు కూసుమంచి మండలం పోచారంలో గ్రామపంచాయతీ నూతన భవనాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 4గంటలకు నాయకన్ గూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 4:30 గంటలకు ఈశ్వర మాదారంలో హై లెవెల్ బ్రిడ్జి, సాయంత్రం 5:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో హై లెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాములను మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## చట్నీలో ఎలుక ఘటనపై మంత్రి ఆగ్రహం

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్‌లోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల హాస్టల్‌లో చట్నీలో ఎలుక కనిపించిన ఘటన కలకలం రేపింది. దీనిపై తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న హాస్టళ్లు, క్యాంటీన్లను తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాలను తయారు చేసే నిర్వాహకులు ఈ÷ూంఎ లైసెన్స్ తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హోటళ్లు, రెస్టారంట్లతో పాటు బేకరీలు, హాస్టళ్లు, క్యాంటీన్లు, ఆహార పదార్థాలు తయారు చేసే నిర్వాహకులపై నిఘా ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని వంట గదిని పరిశీలించారు. వంటగతి అపరిశుభ్రంగా ఉండటంతో ప్రిన్సిపల్, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో ఇలాగే ఉంటుందా? అని సిబ్బందిని నిలదీశారు. వెంటనే మెస్ కాంట్రాక్టర్‌ను మార్చాలని ఆదేశించారు. వందలాది మంది విద్యార్థులు తినే ఆహారం ఇలా అపరిశుభ్రంగా ఉండటం ఏంటని ప్రశ్నించారు. అంతకు ముందు విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోజూ తినే ఆహారంలో బొద్దింకలు, బల్లులు, ఎలుకలు కనిపిస్తూనే ఉన్నాయని విద్యార్థులు వాపోయారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని వడ్డించాలని సిబ్బందికి సూచించారు.

## రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెబుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. ఆయారాం, గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అది పోచారం దాకా వచ్చిందన్నారు. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని కెటిఆర్ విమర్శించారు. గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేని సుప్రీకోర్టు డిస్‌క్వాలిఫై చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారిని డిస్‌క్వాలిఫై అయ్యేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు. పార్లమెంట్‌లో ఆయన రాజ్యాంగాన్ని చూపిస్తారు కానీ ఆ రాజ్యాంగాన్ని మాత్రం పాటించడం లేదన్నారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తాం. సుప్రీంకోర్టులో కేసు వేస్తాం. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారు. ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో బీఆర్ఎస్ ఎంఎల్‌ఏను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌కు ప్రజలు 9 సార్లు అధికారం కట్టబెట్టారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మా భారాస ఎమ్మెల్యేలను ఆరుగురిని లాగేసుకుంది. ఆరుగురు ఎమ్మెల్సీలు, ఒక రాజ్యసభ సభ్యుడిని చేర్చుకుందని కేటీఆర్ అన్నారు. యాంటీ డిఫెక్షన్ లా తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని.. ఇప్పుడు వలసలను ప్రోత్సహించేది కూడా కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పుడు ఆ హామీలనే మర్చిపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి వాటినీ విస్మరించారన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణ మాఫీ చేస్తామని ప్రకటించారని.. ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. అసెంబ్లీ స్పీకర్.. పార్టీ మారిన ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోకపోతే తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా మన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డాడని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని.. రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

## కలుషితాహారంతో విద్యార్థులకు అస్వస్థత

వైద్యులు ఇంటికి పంపించారు. ముగ్గరు విద్యార్థినీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో 20 మంది విద్యార్థులు తమకు కళ్ళ తిరుగుతున్నాయని చెప్పడంతో వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో ప్రోటోకాల్ రగడ

పొన్నం తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఈ ప్రొటోకాల్ వివాదంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి అలకబూనారు..! అసహనంతో ఆలయం బయటే కూర్చుని ఒకింత నిరసన తెలిపినట్లు చేశారు. ఈ క్రమంలోనే తోపులాట కూడా జరిగింది. దీంతో మేయర్‌కు గాయాలయ్యాయి కూడా. కనీసం ప్రొటోకాల్ ప్రకటించడానికి మీకొచ్చిన ఇబ్బందేంటి..? అని ఆలయ అధికారులను మంత్రి ప్రశ్నించారు. చివరికి అధికారులు రంగంలోకి దిగి ఒకటికి రెండుసార్లు నచ్చచెప్పడంతో మంత్రి, మేయర్ అలక వీడారు. అనంతరం కల్యాణోత్సవంలో పొన్నం, విజయలక్ష్మి పాల్గొన్నారు.ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రభుత్వం తరపున అమ్మవార్లకు అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తుండడంతో ఆలయ అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఆలయం చుట్టుపక్కల ప్రధాన రహదారులు మూసివేశారు. అంతా ఓకేగానీ ప్రొటోకల్ విషయంలో మాత్రం రగడ నెలకొంది.

## సొంత జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

ఎస్ టిపి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ,సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి,ఎంపి మల్లురవి, ఎమ్మెల్యేలు,అధికారులు పాల్గొన్నారు. అనం తరం మహబూబ్‌నగర్ కలెక్టర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబర్‌లోపు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ఎ÷–లాన్ రూపొందించాలని సూచించారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

## అంగరంగవైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు. అమ్మవారి మూలవిరాట్‌కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఆలయంలో ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమచ్చారు. రంగురంగు పూలతో అమ్మవారి ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు సిబ్బంది. భక్తుల కోసం క్యూలైన్లు, ÷ఎఖ ఎంట్రీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. లక్షల్లో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూడ్రోజుల కల్యాణ మహోత్సవంలో భాగంగా మొదటి రోజు పెళ్లి కల్యాణ మహోత్సవం జరిగింది. బుధవారం ఉదయం 5 గంటలకు నాదస్వర మంగళ వాయిద్యములు, అభిషేకం నిర్వహిస్తారు. దేవతాపూజలు, అగ్ని ప్రతిష్ఠ గణపతిహోమం, మహా శాంతి హోమం, బలిహరణం, పూర్ణాహుతి ఉంటాయి. అలాగే రాత్రి ఆరు గంటల నుంచి అమ్మవారి రథోత్సవం జరుగనుంది. దీంతో కళ్యాణ ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు పార్కింగ్ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

## సిఎం రేవంత్‌తో క్రికెటర్ సిరాజ్ భేటీ

అభినందించారు. ఈ సందర్భంగా సిరాజ్ టీమిండియా జెర్సీని సీఎం రేవంత్ రెడ్డికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్ అజారుద్దీన్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెస్టిండీస్, అమెరికా వేదికలుగా ఇటీవలే జరిగిన టీ20 వరల్డ్ కప్ ను భారత జట్టు గెలుచుకుంది. భారత జట్టుకు ఎంపికైనా 15 మంది స్క్వాడ్ లో సిరాజ్ ఒక సభ్యుడు. లీగ్ మ్యాచ్ ల వరకు ఆడిన సిరాజ్,.. సూపర్ 8 మ్యాచ్ లకు బెంచ్ కు పరిమితమయ్యాడు. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒక వికెట్ పడగొట్టాడు. పొదుపుగా బౌలింగ్ చేసి ఆకట్టుకున్నాడు. సిరాజ్ ప్రస్తుతం జింబాబ్వే పర్యటనకు దూరంగా ఉన్నాడు. వరల్డ్ కప్ తర్వాత రెస్ట్ ఇచ్చిన ఆటగాళ్లలో సిరాజ్ ఒకరు. ఆగస్టులో సొంతగడ్డపై శ్రీలంకతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు సిరాజ్ అందుబాటులో ఉండనున్నాడు. అంతకముందు సిరాజ్ భారత ఆటగాళ్లతో పాటు ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు డి. మధుసూదన్ నాయక్, సన్యాసయ్య లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారికి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వన మహోత్సవం క్రింద జిల్లాలో మొక్కలు నాటుతున్నట్లు, నేషనల్ హైవే, కెనాల్ బండ్ ల వద్ద మొక్కలు నాటుటకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ల క్రింద జిల్లాలో 50 పాఠశాలలు గుర్తించి మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వారంలోగా లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ల తర్వాత మాల్ లతో టై అప్ చేసి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కు హాట్ స్పాట్ లు గుర్తించి ముందస్తుగా కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసినట్లు ఆయన అన్నారు. బదిలీలు నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఈఈ పిఆర్ వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి -పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి -సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు -ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి

## -వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించా లని అన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మంచినీటికై సంపులు నిర్మించాలని, వాటి ద్వారా వంటగదిపై ఉన్న సింటెక్స్ ట్యాంక్ లో నీరు నింపాలని, మంచినీటికై వేరే సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని, పిల్లలు భోజనం అనంతరం చేతులు కడుక్కోవడానికి స్టీల్ బేసిన్లు ఏర్పాటు చేయాలని, వృధా నీరు ఇంకుడు గుంతల ద్వారా ఆదా చేయాలన్నారు. పాఠశాలలో మంచినీటి సదుపాయం, టాయిలెట్, రిపేర్సు, వంటగదిలో ఎత్తైన ప్రదేశంలో కూరగాయలు ఉంచాలన్నారు. దోమలు మరియు పాములు రాకుండా తలుపులు కిటికీలు రిపేరు చేయించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారితో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ వారు మీరు ఎక్కడ నిలువ కుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రైడే పాటించాలన్నారు. జిల్లా వైద్య అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలను వెంటనే సిద్ధపరచాలని, యుద్ధ ప్రాతిపదికన అన్ని రిపేర్లు చేయించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు అందుబాటులో లేకపోతే అందుకు అధికారులే బాధ్యులని హెచ్చరించారు. డి సి హెచ్ వారి పరిధిలోని అన్ని జనరేటర్లు వెంటనే రిపేరు చేయించాలన్నారు. వర్షాకాలంలో కరెంటు కోత వల్ల ఆసుపత్రుల్లో అంధకారం ఉండరాదు అన్నారు. జనరేటర్ రిపేరుకు కావలసిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. తదుపరి టిసిఎంఎస్ వారి ద్వారా టెండర్లు పిలిపించి జిల్లాలోని అన్ని ఆసుపత్రిలో గల జనరేటర్లు రిపేర్ చేయిస్తామన్నారు. ఈ సమావేశంలోడి ఆర్ డి ఓ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు , ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈ ఈ పి ఆర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
బుధవారం 10 -07- 2024




# ఐఐటీ విద్యార్థికి లాప్ టాప్ బహుకరణ

## – తుడి ఇన్ఫ్రా మేనేజింగ్ పార్ట్నర్ శ్రీనివాసరెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా రేవల్లి మండలం బండరావిబాకుల గ్రామానికి చెందిన జలగం భద్రయ్య కుమారుడు జలగం సాయి రుషీత్ కాన్పూర్ ఐఐటి లో సీటు సంపాదించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయి రిషిత్ కు పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, తుడి ఇన్ఫ్రా మేనేజింగ్ పార్ట్నర్ శ్రీనివాస్ రెడ్డి గారు ల్యాప్టాప్ ను బహుకరించారు. ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థికి సూచించారు.



# మృతుడి కుటుంబానికి యాదవ సంఘం ఆర్థిక సహాయం

**వనపర్తి జిల్లా తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన నూనె రాములు సోమవారం ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. సోమవారం వెల్టూర్ చెరువు దగ్గర విధులు నిర్వహిస్తుండగా చెరువు కట్ట పైనుండి కాలుజారి కింద పడి ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని యాదవ సంఘం సభ్యులు మృతుని కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య, శ్రీనివాసులు, నూనె హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికి శుభాకాంక్షలు తెలిపిన రాజేష్ ఖన్నా



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** హైదరాబాద్ లోని మత్స్య శాఖ కమీషనర్ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఛైర్మెన్ గా భాద్యతలు చేపట్టిన మెట్టు సాయి కుమార్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ సీఎం ఏనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ గంగపుత్ర సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలో సంప్రదాయ మత్యకార గంగపుత్రులకు మాత్రమే మత్య పారిశ్రామిక సహకార సంఘాలలో సభ్యత్వాలు కల్పించే విధముగా రాష్ట్ర ప్రభుత్వము నుండి ప్రత్యేక ఉ తర్వులు వచ్చే విధంగా మెట్టు సాయి కుమార్ గంగపుత్ర కృషి చేస్తూ నిరుపేద గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయలని కోరారు.

# సీఐ జితేందర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

## - వనపర్తి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సీఐ జితేందర్ రెడ్డి పై హత్యా నేరం మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయఏనుముల రేవంత్ రెడ్డి ఏలికలో ఆనాటి కాలంలో లాగా రెడ్డి కులం దౌర్జన్యాలు గ్రామాలలో సామాన్య ప్రజల పైన మరియు ఉద్యోగ రంగంలో కూడా పెరిగిపోతున్నాయని రేవంత్ రెడ్డి సిగ్గుమాలిన రాజ్యాధికారానికి ఇది పరాకాష్ట అని రెడ్డి రాజ్యం అండతో సామాజిక తీవ్రవాదిగా మారిన సీఐ జితేందర్ రెడ్డి నీ వెంటనే అరెస్టు చెయ్యాలి డిమాండ్ చేశారు .గ్రామాలలో వేల ఏండ్లుగా దళితుల పై అగ్రకుల రెడ్ల ఆధిపత్యం ఏ విధంగా సాగిందో ఉద్యోగ వ్యవస్థ లో కూడా అదేవిధంగా దళిత ఉ ద్యోగుల పై రెడ్డి అధికారులు ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారు. తెలంగాణలో రెడ్డి రాజ్యం రాగానే వీళ్ళు ఇంకా చెలరేగి పోయి సోషల్ టెర్రరిస్టుల మాదిరిగా దళితుల్ని వేధిస్తున్నారు అందులో భాగంగానే నీతిగా న్యాయంగా మరియు ఆత్మగౌరవంతో బతికే అశ్వారావుపేట ఎస్ ఐ శ్రీరాముల శ్రీనివాస్ గారిపై సిఐ జితేందర్ రెడ్డి అధికార ఆధిపత్యంతో హింసించాడు. అందుకే అన్యాయంగా శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని వెంటనే జితేందర్ రెడ్డి మరియు అతని చంచాలుగా పని చేస్తున్న పోలీసుల్ని ఉద్యోగాల నుండి వెంటనే డిస్మిస్ చేసి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు.

# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పర్వతగిరి మాజీ జడ్పిటిసి బానోత్ సింగ్ లాల్

## -లంబాడా లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్



**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:** రాష్ట్ర పంచాయితీ రాజ్,మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క జన్మదిన సందర్భంగా మంత్రి సీతక్కను పర్వతగిరి మాజీ జెడ్పిటిసి బానోత్ సింగ్,లంబాడా లైవ్ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు లావుద్య రాజు నాయక్ మంగళవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా సీతక్కకు పూల మొక్క అందించి,శాలువా కప్పి,స్వీట్ బాక్స్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రావెల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న లంబాడా లైవ్ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ భూక్య మోహన్ తదితరులు పాల్గొని మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# నాగిలిగొండ శ్రీ సీతారామచంద్రస్వామీ దేవాలయ చైర్మన్ గా "పదిమల"





**ఉమ్మడిఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** చింతకాని మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామ శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గా నాగిలిగొండ మాజీ ఎంపీటీసీ పదిమల వెంకటనర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా గడ్డం రామారావు, కమిటీ సభ్యులుగా వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మద్దిన్ని రాము, పదిలోజు రామకృష్ణ, సత్తెనపల్లి గోపి, కొనకంచి నరసయ్య, పంది చిన్న కృష్ణయ్య, షేక్ పకీర్, చాట్ల సురేష్, ఇమ్మడి సత్యనారాయణ లను గ్రామస్తుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన పదిమల వెంకటనరసయ్య మాట్లాడుతూ గ్రామస్తులు మా పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవాలయ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి దృఢ నిశ్చయంతో కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో తన వంతుగా తోడ్పాటు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ గా ఎన్నికకు కృషి చేసిన గ్రామ పెద్దలకు, కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.





# వంతెన పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలి

## -తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం ఎర్రగుంట గ్రామం వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం 76 కిలోమీటర్ వద్ద నిర్మించుచున్న వంతెన పనులను తనిఖీ చేశారు. ఈ వంతెన యొక్క స్లాబ్లు ఈనెల 25 కల్లా పూర్తిచేయాలని, వర్షా బావ పరిస్థితుల వలనపనులకుఆటంకంకలిగిన,నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.జాతీయ రహదారి(ఎన్ హెచ్ 30) ఇబ్రహీంపట్నం నుంచి జగదల్పూర్ వరకు వెళ్లే రహదారిలో ఈ వంతెన పనులు చేపట్టినట్లు చెప్పారు.

# రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

## - డిప్యూటీ సీఎం, మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో మంత్రులు పర్యటనలు

## - ఉమ్మడి పది జిల్లాల్లో వర్క్ షాప్ లు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు విధి, విధానాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చైర్మన్ గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు. సభ్యులుగా కమిటీని ఖరారు చేసింది. ఈ కమిటీ ఈనెల 10వ తేదీ నుంచి .. 23వ తేదీ వరకు పాత ఉ మ్మడి జిల్లా కేంద్రాల్లో వరుసగా పర్యటించనుంది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, ఈ పథకానికి సంబంధించి అన్ని జిల్లాల్లో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు వినాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల నుంచే రైతు భరోసా కు నిధులు చెల్లిస్తాం. అందుకే ప్రజా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది. పాత పది జిల్లాల్లో వర్క్ షాప్ ల ద్వారా ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలను మధించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనుంది.

బుధవారం 10 -07- 2024


తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

## -వ్యవసాయ,సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు








**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్ కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించినవని, చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ యొక్క ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం మరియు చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నదని తెలిపారు. పంపు హౌస్ లో ఇరిగేషన్ మరియు ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయినవి తెలిపారు. మోటర్లు చైనా వి అయినందువలన వారి ఇంజనీర్ ల సమక్షంలో ట్రయల్ రన్ పూర్తి చేసుకొని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆగస్టు నెలలో గోదావరి జలాలను ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి యొక్క కోరిక అని ఆయన అన్నారు. కృష్ణా జలాలు అనుకున్న సమయంలో శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ కు రాకపోయినా వైరా ప్రాజెక్టు, సాగర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఆయకట్టుతోపాటు మధ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గోదావరి జలాలను పంపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. ఈ పంప్ హౌస్ లో పంపులు బిగించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందువలన ఈ సంవత్సరం తప్పనిసరిగా ట్రయల్ రన్ పూర్తి చేయకపోతే పంపులకు కూడా ప్రమాదం ఉన్నదని నిపుణులు సూచించారని తెలిపారు. ట్రైలర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూలూరుపాడు టర్నల్ పూర్తి అయ్యే లోపు గోదావరి జలాలను వాడుకుంటూ పంప్ హౌస్ లను వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే ఈ పంపులు చెడిపోకుండా చూసుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని ఆయన తెలిపారు. ఏన్కూరు టర్నల్, లింక్ కెనాల్ ను అత్యవసర ప్రాతిపదిక పైన ముఖ్యమంత్రి అనుమతితో ఈ నెలలో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. టర్నల్ వరకు 104 కిలోమీటర్ల కెనాల్ ను 97% పూర్తి అయిందని కేవలం మూడు శాతం లైనింగ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నవని అవి కూడా ఈ సీజన్ తర్వాత పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఈ మూడు పంప్ హౌస్ లను వినియోగించుకోవడంతోపాటు నాగార్జునసాగర్ ఆయకట్టు కి మీడియం ప్రాజెక్టులు అయినా వైరా లంక సాగర్ కు ఈ సంవత్సరం గోదావరి జలాలను తరలిస్తామని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి యాతలకుంట టర్నల్ పనులు పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలో పాటు అశ్వరావుపేట నియోజకవర్గానికి కూడా నీరు అందిస్తామని తెలిపారు. 7800 కోట్ల రూపాయల ఖర్చుతో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టామని వీటిని వినియోగం లోనికి తేవడం తో పాటు జూలూరు పాడు టర్నల్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరు కు చేరుస్తామని తెలిపారు. అక్కడ మున్నేరు మీద ఆకేరు మీద టర్నల్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసరం అయినా జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేయాలని, పది కిలోమీటర్ల ఫారెస్ట్ అనుమతి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆనాడు 13,500 కోట్లతో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 7800 కోట్లు ఖర్చు చేశామని ఆ మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ పంప్ హౌస్ లను వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ ఆయకట్టు మూడు లక్షల ఎకరాలకు మొత్తం పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే నా యొక్క మరియు ప్రజల యొక్క కోరిక అని మంత్రి తెలిపారు. ఇల్లందు నియోజకవర్గానికి కూడా గోళ్ళ పాడు నుంచి నీరు అందించడం సాధ్యం కాలేదని, అటవీ అనుమతులు లభించకపోవడం వలన సాధ్యపడలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలిస్తామని ఆయన అన్నారు. గోదావరి పై భాగంలో ఉన్నటువంటి ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గానికి తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ దుమ్ముగూడెం మండలంలోని 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నదని దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అన్ని నియోజకవర్గాలకు నియోజకవర్గానికి కొత్తగా లక్ష ఎకరాల చొప్పున సేద్యం లోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటి పథకానికి కూడా వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు ఉన్నందువల్ల సాగర్ నీరు రాకపోయినా గోదావరి జలాలతో త్రాగునీరు సాగునీరు ఆ గోదావరి తల్లి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీర్ పెద్దారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈనెల లోనే ఈ మూడు పంప్ హౌస్ ల ట్రయల్ రన్ పూర్తి చేస్తామని దీని కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే సురేష్ కుమార్ ఇతర ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పూర్తికి మిగిలిన భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** సీతారామ ప్రాజెక్టు స్టేజ్ 2 పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు, ఎన్ఎస్పీ లింక్ కెనాల్ కు ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తయి, ఎక్జిక్యూటివ్ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. ప్రాజెక్టు పూర్తికి మిగిలిన భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంకనూ భూసేకరణ చేయాల్సిన రైతులతో సంధి చర్చలు జరపాలన్నారు. కాల్వ ఏర్పాటుతో రైతుల భూముల విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. 75 శాతం కంటే ఎక్కువ భూమిని కోల్పోతున్న రైతులు, సాగుకు మిగులు భూమి అక్కరకు రాకపోతే, అట్టి భూమిని సేకరణ చేయాలన్నారు. భూసేకరణ లో భూములతో పాటు, నిర్మాణాలు, పైప్ లైన్ లు, షెడ్లు, చెట్లు తదితర అన్నిటి విలువ చూపాలన్నారు. భూములు ఇచ్చిన రైతులకు గిరి వికాసం తదితర ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత నివ్వనున్నట్లు ఆయన అన్నారు. కాల్వ నిర్మాణంలో వున్న గ్యాస్ పైప్ లైన్ దగ్గర కాల్వ ఏర్పాటుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంబంధిత గ్యాస్ కంపెనీ ఇంజనీర్ల సహకారం తీసుకొని, బాక్స్ టన్నెల్ నిర్మాణం చేయాలన్నారు. పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ ఇఇ అర్జున్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, కలెక్టరేట్ భూసేకరణ సూపరింటెండెంట్ మీనన్, ఉద్యానవన అధికారి వేణు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ కి సంబంధించిన పెండింగ్ సమస్యలపై సమగ్ర నివేదిక ఇవ్వండి

## - సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు :** ఏపీఐఐసీ కి సంబంధించిన పెండింగ్ సమస్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏపిఐఐసి, పరిశ్రమల శాఖ కు సంబంధించిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ కార్యక్రమాల గురించి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.. కర్నూలు జిల్లాలో ఏపీఐఐసీ కి సంబంధించి 9074.52 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందని, ఓర్వకల్లు ప్రాంతంలో ఏర్పాటు చేసిన పరిశ్రమలు, గుట్టపాడు క్లస్టర్, ఎం ఎస్ ఎం ఈ ల గురించి వివరించారు..ల్యాండ్ బ్యాంక్ కు సంబంధించి ఏ ప్రాంతంలో ఎంత ల్యాండ్ ఉంది అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు..ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీటి సరఫరా కోసం ముచ్చుమర్రి నుండి మంజూరైన పైప్ లైన్ పనుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు..అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపిఐఐసి భూములకు సంబంధించి మార్ట్ గేజ్ చేసే ప్రక్రియ పై రాష్ట్ర స్థాయి నుండి ఉత్తర్వులు రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ ఎం ను ఆదేశించారు..ఆ మేరకు ఉన్నతాధికారులకు లేఖ రాయాలని సూచించారు.. మ్యూటేషన్ లు ఎవరి పేరుతో ఉండాలో కూడా ఏపీఐఐసీ నే నిర్ణయించాలని కలెక్టర్ తెలిపారు.. ఏపీఐఐసీ కి సంబంధించి ప్రభుత్వం నుండి పెండింగ్ లో ఉన్న సమస్యలపై తనకు సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. త్వరలో తాను ఏపీఐఐసీ పరిశ్రమలు,భూములను విజిట్ చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పరిశ్రమల శాఖ కార్యక్రమాల గురించి ఆ శాఖ జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు... సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 158 దరఖాస్తులు వచ్చాయని, అందులో 149 దరఖాస్తులు అప్రూవ్ చేయడం జరిగిందని, 4 దరఖాస్తులు తిరస్కరణకు గురికాగా, 5 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాలను గురించి వివరించారు..సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించి, అర్హులైన వారికి అనుమతులు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన దరఖాస్తులను పథకం గైడ్ లైన్స్ తో పాటు సంబంధిత ఎంపిడిఓలకు పంపించి, సచివాలయ సిబ్బంది ద్వారా వెరిఫై చేయించాలని కలెక్టర్ జి ఎం ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ మధుసూదన్ రావు, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఏపిఐఐసి జెడ్ఎం సోమశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, ఓర్వకల్లు తహశీల్దార్ నట్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్ ఆఫీసర్స్ కు ఆర్థిక సహాయం



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలోని హెూంగార్డు ఆఫీసర్స్ కు ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన హెూంగార్డులకు అదేవిధంగా హెూంగార్డు కుమార్తెల వివాహలు కోసం మంజురైన ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ నగదు చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందుకున్న వారిలో హెూంగార్డు ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, ఉపేందర్,నవీన్,కోటేశ్వరరావు, కిషన్ వున్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఎసిపి సుశీల్ సింగ్, ఆర్ ఐ సురేష్ పాల్గొన్నారు. హెూంగార్డు అసోసియేషన్ పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





# ఆర్థిక బకాయిలపై శ్వేత పత్రం ప్రకటించాలి ఎస్టీయూ

ఆదోని, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో జిల్లా కౌన్సిలర్ జాన్ విక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర సహధ్యక్షులు సి.నాగరాజు,రాష్ట్ర కౌన్సిలర్ జి.వీరచంద్ర యాదవ్,పట్టణ అధ్యక్షుడు కె. రవి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థిక బకాయిలపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని ,గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన పిఆర్సి బకాయిలు ,డీఏ బకాయిలు, పిఎఫ్,ఎపిజిఎల్ఐ బకాయిలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు...అలాగే త్వరలోనే అన్ని బకాయిలు మంజూరు చేయాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎస్టీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు ఎస్టియు జిల్లా నాయకులు లౌక్య నాయక్, ప్రసాద్,ప్రహ్లాద,ఉరుకుందప్ప, విజయ్, మారయ్య, సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు వ్యాధుల పట్ల జాగ్రత్త



కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : విద్యార్థినీ విద్యార్థులు వ్యాధుల పట్ల చాలా జాగ్రత్త వహించి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని కర్నూలు కళాకారుల సేవా కేంద్రం అధ్యక్షులు బైలుప్పల షఫీయుల్లా అన్నారు. మధ్యాహ్నం కర్నూలు నగరం నందలి ప్రకాష్ నగర్ లో గల శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు నగర పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టూత్ బ్రష్ లు టూత్ పేస్టులు సబ్బులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాద్రి విజయ్ కుమార్, ఆడిటర్ ఎస్ రహీస్ అహ్మద్, ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, రోజా వీధి సమన్వయకర్త, మీసాల సుమలత గారు విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు పరిశుభ్రత పాటించి మంచి విద్యనభ్యసించి గొప్ప ఆదర్శ పౌరులు గా సమాజ సేవలో నిరంతరం కృషి చేయాలని కర్నూలు కళాకారుల సేవా కేంద్రం అధ్యక్షులు బైలుప్పల షఫీయుల్లా విద్యార్థినీ విద్యార్థులకు కోరారు. సేవా కార్యక్రమ నిర్వహకులకు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



# జలసముద్రముగా మారిన ఆత్మకూరు

## (ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు )

ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంగత రాత్రి ఆత్మకూరు పట్టణంలో కురిసిన భారీ వర్షానికి ఏకలవ్య నగర్ తదితర ప్రాంతాలు జలమయం కావడంతో.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి, వర్షపు నీటి మళ్లింపు చర్యలు మరియు అల్పాహారం అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.

# వరద ముంపు ప్రాంత ప్రజలకు నష్టపరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలి :సిపిఎం



ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : పట్టణంలోని నంద్యాల రోడ్డు నుంచి భవనాశి వరకు ప్రవహించే గుండ్లకమ్మ వాగు వెంబడి నివసిస్తు ప్రతి సంవత్సరం కురిసే వర్షాల వల్ల గుండ్లకమ్మ వాగు కన్ను ఎర్ర చేసింది అంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్, జి నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల గుండ్లకమ్మ వాగు వెంబడి ఉన్నటువంటి కాలనీలలో దాదాపు 1:30 నుంచి 2 అడుగుల నీళ్లు ఇళ్లలోకి చేరుకోవడం తో ఏకలవ్య నగర్,పద్మావతి నగర్, తాతయ్య గుడి హుస్సేన్నా నగర్ తదితర కాలనీలో ప్రజలు తెల్లవారుజామున 3:00 నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కున గడిపారు అన్నారు.. ఈ పాపం గత పాలక ప్రభుత్వాలదే అని వారు విమర్శించారు. గత అనేక సంవత్సరాలుగా సిపిఎం పార్టీ పోరాటాలు చేస్తూ ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి గుండ్లకమ్మ వాగును వెడల్పు చేసి రివిట్మెంటు చేయాలని డిమాండ్ చేసి కొంత బడ్జెట్ కేటాయిస్తే ఆ పనులు పూర్తి కాకపోవడంతో ఈరోజు పట్టణంలోని లక్ష్మీ నగర్, హుస్సేన్నా నగర్,పద్మావతి నగర్,తాతయ్య గుడి, ఇందిరా నగర్ ,గరీబ్ నగర్, తదితర కాలనీలో ప్రజలు వర్షా కాలము వచ్చిందంటే ఎప్పుడు ఇండ్లలోకి నీళ్లు వస్తాయో తెలియని పరిస్థితులలో ఉన్నారన్నారు.. కావున వరదలకు గురైన ఏకలవ్య నగర్, పద్మావతి నగర్,తాతయ్య గుడి,హుస్సేన్ సాగర్, కాలనీలో ఇళ్లలోకి నీరు వచ్చిన ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీగా వారు డిమాండ్ చేశారు. ఆయా కాలనీలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలి

## (భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ)



ఆత్మకూర్, తెలంగాణ ముచ్చట్లు : పట్టణంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సొంతభవనాలు ఏర్పాటు చేసి హాస్టల్ విద్యా సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎమ్మార్ నాయక్ ,ఎస్ఎఫ్ఐ ఆత్మకూర్ పట్టణ కార్యదర్శి కే దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఆత్మకూరు పట్టణంలోని ఎస్సీ ప్రభుత్వ సంక్షేమ బాలుల వసతి గృహాన్ని విజిట్ చేసి .అక్కడ ఉన్నటువంటి విద్యార్థి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా స్నానం గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. అదేవిధంగా కుక్స్, కమాటీ ,వర్కర్స్ .ని కూడా ఏర్పాటు చేసి.హాస్టల్ విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని వారు అన్నారు. అదేవిధంగా ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్నటువంటి కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మకూర్ ఎస్సీ ఎస్టీ బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సంత భవనాలు ఏర్పాటు చేసి హాస్టల్లో కాళీ ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి మెస్ ఛార్జీలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు .హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ఉన్నతాధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు.ఇప్పుడైనా హాస్టల్ విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సొంత భవనాలు ఏర్పాటు చేసి పెండింగ్లో ఉన్నటువంటి మేస్చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి ,దిలీప్ ,లింగేష్, రాజు, బాబు, రవి ,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిపార్టీ సీనియర్ నాయకుడు రేడియం నూర్ జన్మదిన వేడుకలు





ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణం టిడిపి సీనియర్ నాయకుడు రేడియం నూర్ జన్మదిన వేడుక సందర్భంగా భారీగా కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. టిడిపి సీనియర్ నాయకులు రేడియం నూర్ మాట్లాడుతూ నేను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకునిగా పనిచేస్తూ రియల్ ఎస్టేట్ రంగంలోను కొనసాగుతున్నాను. నా జన్మదిన వేడుకకు నా పిలుపు అందుకొని వచ్చిన నా బంధుమిత్రులు నా స్నేహితులు నాఆప్తులు ఈ యొక్క కార్యక్రమానికి వచ్చినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుచున్నాను. టిడిపి పార్టీ కార్యాలయం నందు నా యొక్క జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నవారు. టిడిపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి. పట్టణాధ్యక్షుడు వేణుగోపాల్. లాయర్ గోవిందరెడ్డి. లాయర్ గిరిరాజు. అబ్దుల్లాపురం భాష. వెంకటాపురం టిడిపి ప్రెసిడెంట్ రాజారెడ్డి తదితరులు పార్టీ నాయకులు. అభిమానులు. మీడియా మిత్రులు నా యొక్క జన్మదిన వేడుకను జరిపినందుకు మీకు నా యొక్క కృతజ్ఞతలు.



# కబ్జాలో ఉన్న మా భూమిని తిరిగి ఇప్పించండి

## "తాసిల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల ఆవేదన"

పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : పులివెందుల మండలంలోని కనంపల్లి గ్రామంలో తమ భూమి ఆక్రమణకు గురి అయిందని గ్రామానికి చెందిన భుక్కే కాలే నాయక్ కుటుంబ సభ్యులు మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా భుక్కే కాళీ నాయక్ కోడలు బుక్కే రేష్మ మాట్లాడుతూ కనంపల్లి గ్రామానికి చెందిన మూడే దశరథ నాయక్ తమ మామ పేరు మీద ఉన్నటువంటి ఎకరా1: 10 ఆక్రమించారని పేర్కొన్నారు. గత ఏడు సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఎటువంటి ఫలితము లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని తమ భూమి తమకు అప్ప చెప్పాలని కోరారు.

# రాచర్ల ఎస్సైగా ఇమ్మానియేల్:



ప్రకాశం, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా రాచర్ల ఎస్సైగా పందిటి ఇమ్మానియేల్ బాధ్యతలు చేపట్టారు జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి ఎం బాలసుందర్రావు ఆయనను రాచర్ల ఇంచార్జ్ ఎస్సైగా నియమించారు ఈ మేరకు మంగళవారం ఇమ్మానియేల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న పి సుబ్రహ్మణ్యం ఆయన సొంత జిల్లా తిరుపతికి బదిలీ అయినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బోరు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే ముత్తుముల

తెలంగాణ ముచ్చట్లు :ప్రకాశం జిల్లా కంభం పట్టణంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ (గురుకుల పాఠశాలలో) బోరు ఏర్పాటు చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదివారం తనిఖీ చేసిన సమయంలో బడిలో మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. దీంతో ఎమ్మెల్యే కలెక్టర్ కు ఫోన్లో మాట్లాడి బోరు మంజూరు చేయించారు. జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి ఆధ్వర్యంలో బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో కంభం జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి మండల టిడిపి అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు కొత్తపల్లి శ్రీనివాసులు రాయపాడు మాజీ సర్పంచ్ మద్దుకూరు కోటయ్య, పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273 తెలుగు దిన పత్రిక



## యర్రగొండపాలెం నియోజకవర్గ సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి సహకరించాలి


### మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి గారిని కోరిన ఎరిక్షన్ బాబు

**తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గలోని సాంఘిక సంక్షేమ, గురుకుల వసతి గృహల అభివృద్ధి, నూతన భవన నిర్మాణాలు, అడ్మిషన్లను పెంచాలని మంత్రి గారికి వినతి అమరావతి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి గారిని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి గారికి యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గిరిజన వసతి గృహలకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లు, అదనపు భవన నిర్మాణాలు అలాగే విద్యార్థుల అడ్మిషన్ సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యర్రగొండపాలెం పట్టణం లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర మరియు బాలికల వసితి గృహాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై తక్షణమే సహాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఎరిక్షన్ బాబు గారి వినతిని మంత్రి స్వామి గారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.

## డాక్టర్ నిర్లక్ష్యం వలన ప్రాణం విడిచిన పసికందు







**మార్కాపురం, తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం గానుగ పెంట గ్రామానికి చెందిన అమ్మల బ్రోలు రమణ అనే గర్భిణీ స్త్రీ ని కందుల ఓబులు రెడ్డి హాస్పిటల్ కి సోమవారం ఉదయం 11 గంటలకు హాస్పిటల్లో జాయిన్ అయినా డాక్టర్ ఆంజనేయులు ఆపరేషన్ చేసి బిడ్డను తీసిన తర్వాత హార్ట్ క్లేంప్ ఫెయిల్ అయ్యి సరిగా పట్టించుకోకపోవడం వలన తగిన సౌకర్యాలు అందుబాటులో లేక ఇన్మిన్స్ లేదు,హార్ట్ 4 చిప్స్,హాస్పిటల్ లో ఈఎంఆర్ లేదు,గైనిక్ ల్యాబ్ లేదు,ఇవన్నీ సౌకర్యాలు లేక మేనేజ్మెంట్ చేసే వాళ్ళది తప్పు అని అక్కడ వర్క్ చేసే నర్స్ చెబుతున్న మాటలు డాక్టర్ అక్కడ ఉన్న నర్సుని కూడా అసబ్యకరంగా మరియు దురుసుగా బూతులు మాట్లాడుతూ ప్రవర్తించాడని నర్స్ కూడా ఆవేదన వ్యక్తం చేసింది. డాక్టర్ నిర్లక్ష్యంతోనే నా బిడ్డను పోగొట్టుకున్న అని తల్లి ఆవేదన చెందుతుంది. దీనికి సంబంధించి అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గానుగ పెంట గ్రామస్తులు కోరుతున్నారు.

## శభాష్ ట్రాన్స్ కో ఏ ఈ మధుబాబు

**పులేటివారిపాలెం, తెలంగాణ ముచ్చట్లు :** మండల పరిధిలోని పోకూరు లో సోమవారంరాత్రి కురిసిన గాలివానకు విద్యుత్ స్తంభం నేలకొరిగింది. రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచింది. సమాచారం తెలుసుకున్న వలేటి వారి పాలెం మండల ట్రా న్సకో ఏఈ మధు బాబు యుద్ధ ప్రాతిపదికన నూతన విద్యుత్ స్తంభాన్ని దగ్గర ఉండి ఏర్పాటు చేయించారు. మధు బాబు, సిబ్బంది లను గ్రామ ప్రజలు అభినందించారు.

### ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన

## ఎమ్మిగనూరు శాసనసభ్యులు డా బి వి జయనాగేశ్వరరెడ్డి

### - పేదల సొంతింటి కలను నెరవేర్చనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
### - మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్



**నందవరం మండలం, తెలంగాణ ముచ్చట్లు :** నందవరం మండల కేంద్రం లొ నందవరం లొ మాజీ మార్కెట్ యార్డ్ చేర్మన్ మాధవ్ రావు దేశాయ్. మాట్లాడుతు ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసన సభ్యులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సొంతింటి కలను నిజం చేయడానికి ఉచిత ఇసుక పాలసి విధానాన్ని అమలు చేయడాన్ని హర్షిస్తూ నందవరం మండల పరిధిలో వున్న గ్రామ ల ప్రజల తరపున మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత ఇసుక పాలసి రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత ఇసుక పాలసీ ప్రవేశ పెట్టడం ద్వారా రాష్ట్రంలో నిర్మాణ రంగం ఊపందు కోనుందని, తద్వారా పేదల సొంతింటి కల నెరవేరనున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేశారని ఆయన తెలిపారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానం అని, పారదర్శకత, ముందు చూపుతో శాండ్ పాలసీని నారా చంద్రబాబు నాయుడు రూపొందించడం జరిగినదని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ఇసుక మాఫియాతో కోట్లు కొల్లగొట్టారని ఆయన దుయ్యబట్టారు. ఒక్క ఇసుక కుంభకోణం ద్వారా జగన్ సుమారు 50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టి వైసీపీ నేతలే ఇసుకాసురుల అవతారం ఎత్తి దోచుకున్నారని పేర్కొన్నారు. వైసిపి నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇల్లు కట్టొచ్చంటే జగన్ అండ్ కో అవినీతి ఏ స్థాయిలో చేశారో అర్థం చేసుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారని, ఇసుక పాలసీ అమలులో నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని ఆయన అన్నారు. అందుకని ప్రజలు చంద్రబాబు నాయుడు కు జయకేతనం చేశారని ఆయన తెలిపారు. అయితే ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు నందవరం మండలం ఎమ్మిగనూరు మండలం గోనెగండ్ల మండలం ఇలాంటి గ్రామీణ ప్రాంతాలకు గుడి కంబాల నుండి ఇక్కడ తెచ్చుకోవాలి అనుకుంటే దాదాపు 100 కిలోమీటర్లు అవుతుంది. కానీ ప్రజలకు అందుబాటులో ఉండే నాగలదిన్నె రిచ్ ను మరల పునరుద్ధరించాలని ప్రభుత్వ అధికారులకు తెలపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## గుర్తింపు లేకుండా ఇంటర్మీడియట్ కాలేజీ నడుపుతున్న "రేస్" కాలేజీ యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలి



**తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా ఒంగోలు నగరపాలకసంస్థ పోలేరమ్మ గుడి వద్ద నూతనంగా వెలసిన " రేస్ " జూనియర్ కాలేజీ నందు నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యం వాళ్ళు తరగతులు నిర్వహిస్తున్నారని, గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మొదటి సంవత్సరానికి 70 వేల రూపాయలు వరకు అక్రమంగా ఫీజులు వసూళ్ళు చేస్తున్నారని ఇంటర్మిడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి విక్టర్ సైమన్ కలిసి మాస్ అధ్యక్షులు శివాజీ, జోషప్ లు పిర్యాదు చేశారు. కాలేజీకి గుర్తింపు లేకుండా నడపటం వలన విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో పడుతుందని, నిబంధనలు విస్మరించి కాలేజీ నడుపుతున్న యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలని అంతేకాక జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు కలిగిన కాలేజీలను, వాటికున్న విధివిధానలను ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా పత్రిక ముఖంగా ప్రకటించి విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని శివాజీ కోరారు..ఇంటర్మిడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి విక్టర్ సైమన్ స్పందిస్తూ కాలేజీని తనిఖీ చేసి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## మేలైన పశుగ్రాసాలు సాగు చేస్తే పాల ఉత్పత్తి పెరుగుదల

**కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు :** మండల పరిధిలోని కొండి కందుకూరు రైతు సేవా కేంద్రంలో పశు గ్రాస వారోత్సవాలు మంగళవారం జరిగగాయి. ఈ కార్యక్రమానికి కందుకూరు పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్ర మోహన్ హాజరై రైతులకు మేలైన పశు గ్రాసాల సాగు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు .మేలైన పశు గ్రాసాలు సాగు చేయడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి తద్వారా పాడి పోషణ లాభదాయకంగా ఉంటుందని పశు పోషకులకు అవగాహన కల్పించారు. సూపర్ నేపియర్ బహు వార్షిక పశు గ్రాసం నీటి వసతి ఉన్న వాళ్ళు నాటుకోవడం వలన ఒక హెక్టర్ కి 80 నుండి 100 టన్నుల పశు గ్రాసం లభిస్తుంది అని పేర్కొన్నారు. గడ్డి ఖత్తిరించే మిషన్ వినియోగంవలన 10 నుండి 20 శాతం గడ్డి వృధా కాకుండా, 5 నుండి 10 శాతం పాల దిగుబడి వస్తుంది అని కనుపుల గడ్డిని 3 నుండి 4 అంగుళాలు సైజు గడ్డి కత్తిరించడం వలన రుచిగా ఉండి ఆహారం బాగా తీసుకొంటాయని తద్వారా పాల దిగుబడి పెరుగుతుంది అని తెలియజేసారు.



## చంద్రబాబు పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన జీవి

**పల్నాడు తెలంగాణ ముచ్చట్లు :** పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాలభిషేకం చేశారు. ఉచిత ఇసుక పథకం అమలు సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో కలిసి పట్టణంలోని ఎనుగుపాలెం రోడ్ లో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సిపిఐ నాయకులుసంద్రపాటి షైదా,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## పులివెందుల నియోజకవర్గ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన బీటెక్ రవి

**పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు :** పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను గురించి తెదేపా పురపాలక ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి విజయవాడలో మంగళవారం వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల, మార్కెటింగ్, సహకార, మత్స్యకారు శాఖ, మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ని, రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ని కలిసి, సమస్యలను వివరించారు. ఈ మేరకు మంత్రులు పులివెందుల నియోజకవర్గం లోని సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు.



## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం పట్టించుకోని అధికారులు

**తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం పాపినేనిపల్లి గ్రామంలోని రామాలయం వద్ద ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు విద్యుత్ స్తంభం కూలి పక్కనే ఉన్న ఇంటిపై లేదా ప్రజలపై పడిపోతుందో అని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవటం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పట్టించుకోని కూలిపోతున్న విద్యుత్ స్తంభం స్థానంలో మరో స్తంభం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273
బుధవారం 10 -07- 2024



# సినిమా న్యూస్



## కాజల్ మాత్రమే టార్గెట్...ఏం పాపం!

మెగాస్టార్ చిరంజీవి, విశ్వనటుడు కమల్ హాసన్ లాంటి స్టార్ హీరోలతో కలిసి పనిచేయాలంటే హీరోయిన్లు అయితే సరిపోదు. వాళ్లకి అదృష్టం కూడా కలిసిరావాలి. అప్పుడే వాళ్లతో నటించే ఛాన్స్. కానీ చందమామ కాజల్ అగర్వాల్ విషయంలో మాత్రం అదృష్టం ఒక్కటే కాదు. అంతకు మించి లక్ ఉంటే తప్ప పనయ్యేలా లేదు. అవును ఈ హీరోలిద్దరి విషయంలో కాజల్ కి చేదు అనుభవమే ఎదురైంది. అనుభవం అనేకంటే చిన్నపాటి అవమానంగానేని దీన్ని భావించాలని నెగిటివ్ సెన్స్ సైతం తెరపైకి వస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన %-%ఆచార్య%-% సినిమాలో హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. ఆమెపై షూటింగ్ కూడా చేసారు. చిరుకి మెయిన్ లీడ్ ఆమె కావడంతో చాలా రోజులు షూట్ లో పాల్గొంది. కానీ రిలీజ్ అయ్యే సరికి తెరపై కాజల్ ఎక్కడా కనిపించలేదు. ఇదేంటి కాజల్ లేదని అభిమానులంతా సందేహపడ్డారు. కానీ ఆమె పోర్షన్ ని చివరి నిమిషయంలో తొలగించాల్సి వచ్చింది. సినిమా లెంగ్త్ పెరిగిపోవడం సహా ఆమె పాత్ర అంత కీలకం కాకపోవడంతో ఆమె పోర్షన్ మొత్తాన్ని తొలగించారు. ఇదే రకమైన అనుభవం %-%భారతీయుడు-2%-%లోనూ ఫేస్ చేస్తోంది. ఈ సినిమాలో కాజల్ తో పాటు రకుల్ ప్రీత్ సింగ్ కూడా మెయిన్ లీడ్ కి ఎంపికయ్యారు. కాజల్ పై షూటింగ్ కూడా చేసారు. కమల్ సరసన కాజల్ ని చూడొచ్చని అభిమానులు ఆశపడ్డారు. కానీ నిరాశే ఎదురవుతుంది. ఆమె పాత్రని రెండవ భాగం నుంచి భారతీయుడు మూడవ భాగానికి తరలించారు.రెండవ భాగంలో కాజల్ పాత్ర అవసరం లేదని భావించి



శంకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ ఆమె సహనటి రకుల్ ప్రీత్ సింగ్ పాత్ర మాత్రం ఉంటుంది. దీంతో మరోసారి కాజల్ కి చేదు అనుభవం తప్పలేదు. అభిమానులకు నిరాశ తప్పలేదు. ఎందుకిలా జరిగింది అంటే కాజల్ వద్ద కూడా సరైన సమాధానం లేదు. ఈ విషయంలో అమ్మడు సైతం అసంతృప్తిగా ఉందని ఆమె మాటల్ని బట్టి తెలుస్తుంది. ఒకేసారి ఇలా అగ్ర హీరోల చిత్రాల నుంచి ఇలాంటి అనుభవం ఎదురయ్యే సరికి అభిమానులు నిరాశలో కూరుకుపోతున్నారు.

## చీరందంలో బీచ్ లో చెలరేగిన హాట్ లేడీ!



మోడల్ కం నటి నేహా మాలిక్ బికినీ బీచ్ విహారం గురించి తెలిలోసిందే. నేహా అన్ లిమిటెడ్ గ్లామర్ షో యువతరంలో నిరంతరం హాట్ టాపిక్. టూపీస్, స్విమ్ షూట్ ఏదైనా సరే బికినీ ట్రీట్ లో కిర్రెక్కించడం అమ్మడి స్పెషాల్టీ. ఆ విషయంలో ట్రెండ్ ని ఫాలో అవ్వడం కాదు. న్యూ ట్రెండ్ నే సృష్టిస్తుంది. చేతిలో సినిమాలు లేకపోయినా అంతటి ఫాలోయింగ్ ఎలా సాధ్యమంటే? ఇన్ స్టా క్రేజ్ తోనే దక్కించుకుం దన్నది అందిరికీ తెలిసిన వాస్తవం. తాజాగా అమ్మడు మరోసారి బీచ్ లో చెలరేగింది. సముద్ర స్నానం ఆచరిస్తూ అమ్మడు చీరందంలో చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. తెలుపు వర్ణం సారీ, బ్లౌజ్ లో స్నానమాడుతూ తడి అందాలతో ముప్పేట దాడి చేసిందిలా. అమ్మడి స్కిన్ షో పీక్స్ లో హైలైట్ అవుతుంది. రకరకాల భంగిమల్లో కెమారాకి ఫోజులిచ్చి నెట్టింట పెద్ద దుమారమే రేపింది. ప్రస్తుతం ఆఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నేహాలో వాడి వేడికి కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. ఇలా చీర ధరించి బీచ్ లో అందాల వడ్డన చేయడం కూడా నేహాకి ఇదే తొలిసారి కావచ్చు అంటున్నారు ఫాలోవర్స్. ఇక నేహా కెరీర్ మ్యాటర్ కి వస్తే... మోడలింగ్ నుంచి గ్లామర్ ప్రపంచంలో అడుగుపెట్టింది. పంజాబీ చిత్రాలు సహా బాలీవుడ్ లోనూ నటిస్తోంది. చండీగర్ లో మెడిసిన్ పూర్తి చేసి ఫ్రాంక్ ఫిన్ కోర్సు కోసం ఇండోర్ కు వెళ్లి చివరికి ముంబైలో స్థిరపడింది. మోడలింగ్ సహా నటిగా కెరీర్ ను ప్రారంభించింది. యుటివి %-%బిందాస్%-%లో 2013 లో ఫియర్లెస్ పేరుతో తన మొదటి సీరియల్ పాపులరైంది. బాలీవుడ్ మూవీ %-%భన్వారీ కా జల్%-%లో తొలిచిత్రం. ఆమె మొట్టమొదటి మ్యూజిక్ వీడియో సాంగ్ మికా సింగ్ .. సోను నిగమ్లతో కలిసి ఇష్క్ కార్లేతో పాపులరైంది. ముసాఫిర్ (2020)-గాంధీ ఫెర్ ఆ జియా (2020)-ఐ ప్రామిస్ (2019) లాంటి చిత్రాల్లో నటించింది. మ్యూజిక్ వీడియో ధూప్ మెయి నా చల్ తరువాత ఆమె వెలుగులోకి వచ్చింది. ఆ తరువాత హిందీ -పంజాబీ ఆల్బమ్ లతో మరింతగా పాపులర్ అయ్యింది.

## బిగ్ బాస్ మోనాల్.. వాట్వే బ్లాస్టింగ్ లుక్!

బిగ్ బాస్ బ్యూటీ మోనాల్ గజ్జర్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. అల్లరి నరేష్ సుడిగాడు మూవీతో టాలీవుడ్ కు పరిచయమైంది ఈ అమ్మడు. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. కానీ సినిమాల కన్నా బిగ్ బాస్ షోతో తెలుగులో మంచి గుర్తింపు సంపాదించుకుంది. బిగ్ బాస్-4 సీజన్ లో తన ఆటతో అందరినీ ఆకట్టుకుంది. గ్లామరస్ గా కనిపిస్తూ కుర్రాళ్ల మనసులు దోచేసింది. యూత్ లో ఫుల్ ఫాలోయింగ్ దక్కించుకుంది ఈ బ్యూటీ. దీంతో ఆమెకు తెలుగు సినిమాల్లో మంచి అవకాశాలు వస్తాయని అంతా అనుకున్నారు కానీ అలా జరగలేదు. ప్రస్తుతం బుల్లితెరపై సందడి చేస్తోంది బ్యూటీ. పలు డ్యాన్స్ షోలకు జడ్జిగా వ్యవహరిస్తోంది. దాంతోపాటు వరుస గుజరాతీ సినిమాల్లో నటిస్తోంది. యాక్ట్రెస్ గా రానిస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది అమ్మడు. హీట్ పుట్టించే పిక్స్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది. గ్లామర్ గేట్లు ఎత్తేసి అందాలు ఆరబోస్తుంటోంది. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది మోనాల్. పర్పుల్ కలర్ లాంగ్ ఫ్రాక్ లో ఫోటో షూట్ పోస్ట్ చేసింది. అందులో సింపుల్ మేకప్ తో మోనాల్ అదిరిపోయింది. క్రేజీ నెక్ సెట్ ఆమె అందాన్ని



మరింత పెంచింది. ముఖ్యంగా ఎద అందాలతో కవ్విస్తోంది. సిడ్నీ ఒపెరా హౌస్ లో ఐదో అంతర్జాతీయ గుజరాతీ ఫిల్మ్ ఫెస్టివల్ జరిగినట్లు తెలిపింది మోనాల్.

## అఖండ - మోక్షజ్ఞ - హిందుత్వం.. సూపర్ కాంబో



నందమూరి ఫ్యాన్స్ అఖండ 2 కోసం ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తు న్నారో ప్రత్యేకంగా చెప్పన క్కర్లేదు. ఇదే సమయంలో వారు బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ కోసం కూడా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండు ఎదురు చూపుల కు ఒకే సారి తెర పడబోతుంది అంటూ నందమూరి కాంపౌండ్ నుంచి సమాచారం అందుతోంది. విశ్వస నీయంగా అందుతున్న సమా చారం ప్రకారం బాల య్య హీరోగా బోయ పాటి దర్శక త్వంలో రూపొంద బోతున్న అఖండ 2 లో కీలకమైన పాత్రను మోక్షజ్ఞతో చేయిం చబోతున్నారు. సెకండ్ హాఫ్ లో వచ్చే ఆ పాత్ర సినిమా కి హైప్ తెచ్చి పెడు తుందని అంటున్నారు. బాలయ్య కి బోయపాటి అంటే గురి ఎక్కువ.. అందుకే మోక్షజ్ఞ ఎంట్రీ కి అఖండ 2 తో ఓకే చెప్పాడని తెలుస్తోంది. అఖండ 2 లో హిందుత్వం ను చూపించడంతో పాటు, సనాతన ధర్మ ను కాపాడుకోవాల్సిన అవసరం గురించి కూడా వివరించబోతున్నారు అనే వార్తలు వస్తున్నాయి. మొత్తానికి బాలయ్య - బోయపాటి కాంబో హిట్ కాంబోగా ఇప్పటికే హ్యాట్రిక్ సొంతం చేసుకోగా, హిందుత్వం మరియు మోక్షజ్ఞ ల వల్ల అఖండ 2 అద్భుతంగా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బోయపాటి రాసుకున్న పాత్ర కోసం మోక్షజ్ఞ లుక్ టెస్ట్ పూర్తి అయ్యింది. మోక్షజ్ఞ బాడీ లాంగ్వేజ్ కి తగ్గట్లుగా షూటింగ్ సమయంలో పాత్ర కి సంబంధించిన మార్పులు చేర్పులు చేసుకుంటూ వెళ్లాలని భావిస్తున్నారు. విదేశాల్లో యాక్టింగ్ మరియు డైరెక్షన్ పై సుదీర్ఘ కాలం పాటు ట్రైనింగ్ తీసుకున్న మోక్షజ్ఞ హీరో గా కూడా ముందు ముందు ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.అఖండ 2 వంటి హిందుత్వ సినిమా మరియు హిట్ కాంబోలో నటించడం ద్వారా మోక్షజ్ఞ మొదటి ప్రాజెక్ట్ సేఫ్ ప్రాజెక్ట్ అవుతుంది అనేది ఇండస్ట్రీ వర్గాల అభిప్రాయం.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com